# క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న లక్ష్మారెడ్డి

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 14 : క్రీడలతో మానసికోల్లాసం,, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బాలానగర్ మండలం ఈదమ్మగడ్డతండాలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విజేతలకు జ్ఞాపిక, బహుమతులను అందజేశారు. మాజీ జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, గిరిజన జిల్లా నాయకుడు లక్ష్మణ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, గోపాల్‌రెడ్డి, ప్రకాశ్, శివానందరెడ్డి, మల్లేశ్, లక్ష్మయ్య, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## బాధితుడికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), ఫిబ్రవరి 14 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దవాఖానకు వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



సత్యనారాయణగౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## చదువుతోనే బంగారు భవిష్యత్

పాలమూరు, ఫిబ్రవరి 14 : చదువుతోనే బంగారు భవిష్యత్ సాధ్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం ధర్మాపూర్, కోడూర్, రాంచంద్రపూర్, కోటకదిర జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సొంత నిధులతో ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియళ్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమయం వృథా చేసుకోకుండా పదో తరగతి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ధర్మాపూర్ ఉన్నత పాఠశాలలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 15రోజుల్లో ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాలన్నారు.

***నాణ్యమైన విద్యుత్ అందించాలి..***

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 : ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఎమ్మెల్యే ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి, ఇంటి అవసరాలకు తగిన విద్యుత్ అందించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్యలు రానీయొద్దని ఆయన సూచించారు. మహబూబ్‌నగర్‌కు నూతనంగా వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లను వేసవి రాకముందే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ పీవీ రమేశ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీఈలు నవీన్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్ నాయకులు సుధాకర్‌రెడ్డి, షబ్బీర్ అహ్మద్ ఉన్నారు.

## ప్రతితండాకు బీటీరోడ్డు వేస్తాం



మైసమ్మకుంట తండా – కేశ్యాతండాకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల(రాజాపూర్), ఫిబ్రవరి 14 : నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీరోడ్డు వేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండలంలోని మైసమ్మకుంటతండా నుంచి కేశ్యాతండా వరకు నిర్మాణం చేసే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.90లక్షలతో పనులను చేపట్టనున్నారు. అదేవిధంగా రాజాపూర్ మండలం నర్సింగ్‌తండా పంచాయతీ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతి పల్లెకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

***నవాబుపేట మండలంలో..***

నవాబ్‌పేట, ఫిబ్రవరి 14 : మండలంలోని కొల్లూరు ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి దేపల్లె వరకు రూ.4.15కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం పాల్గొన్నారు.

## శిఖం భూమి ఖబ్జాపై అధికారుల విచారణ

నమస్తే ఎఫెక్ట్

నవాబ్‌పేట, ఫిబ్రవరి 14 : మండలంలోని కొల్లూరులో ఓ శిఖం భూమిని ఖబ్జా చేసిన వ్యవహారంపై రెవెన్యూ అధికారులు శుక్రవారం విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 8లోని శిఖం భూమిని ఖబ్జాచేసిన విషయంలో 'దర్జాగా శిఖం భూమి ఖబ్జా' శీర్షికతో శుక్రవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన సర్వేయర్ అమీనొద్దీన్ సదరు శిఖం భూమి వద్దకు వెళ్లి సర్వేనెంబర్ 8లోని 11 గుంటల భూమికి సంబంధించిన హద్దురాళ్లను పరిశీలించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

కావలెను
★ మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥ప్ర॥ 8686166354, 7842520780.
NT-MBNR

GOLD FINANCE
★ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# కార్పొరేషన్‌తో మరింత అభివృద్ధి

- కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 14 : మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా ఏర్పడడంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో శుక్రవారం మహబూబ్‌నగర్ మహా నగరోత్సవం కార్యక్రమాన్ని కలెక్టర్ ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌గా ఏర్పడిన సందర్భంగా ప్రజలను ఉత్సాహపరిచేందుకు మినీ శిల్పారామంలో స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఏండ్లుగా కార్పొరేషన్ కోసం ఎదురుచూశామని, సీఎం రేవంత్ కృషి వల్ల సాధ్యమైందన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు మున్సిపాలిటీకి చెందిన స్వేచ్ఛ వాహనాలు ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహా నగరోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే యెన్నం

***బోసిపోయిన స్టాళ్లు..***

మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మార్చడంతో మహానగరోత్సవం కార్యక్రమం మధ్యాహ్నం 2:30గంటలకు అట్టహాసంగా ప్రారంభించాలని నిర్ణయించినా ప్రజలు రాకపోవడంతో సాయంత్రం 4:30 గంటలకు పొడిగించారు. అప్పటికీ ఎవరూ కనబడకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు నిరాశకు గురయ్యారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే 5గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించారు.



జనం లేక ఖాళీగా కనిపిస్తున్న స్టాళ్లు

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరిటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 : తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోషియేషన్ నూతన క్యాలెండర్‌ను మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్ శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ చీఫ్ అడ్వైజర్ ఆల్బీన, కరుణ, సునీత, వెంకటమ్మ, నీలిమ, రామానాయుడు, శ్రీధర్, సతీష్ కుమార్, సుజిత, ఆసిబుద్దీన్, శ్యాంసుదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

మక్తల్, ఫిబ్రవరి 14 : మక్తల్ ప్రభుత్వ ఏరియా దవాఖానలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే వేతనలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్ శిల్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజులు మాట్లాడుతూ ఐదు నెలలుగా బకాయిలు ఉండగా, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.26వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి కార్మికులకు డ్రెస్ కోడ్, గ్లౌజ్‌లు అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు బాల్‌రాజ్, నరేశ్‌కుమార్, భీమ్, పవన్, మహబూబ్, జములమ్మ, సంధ్య, లక్ష్మి, నర్మద, తిప్పమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 : ఉమ్మడి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ పదవీకాలన్ని మరో ఆరునెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పీఏసీసీఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 14 : అడ్డాకుల మండలంలోని కాటవరం జాతీయ రహదారిపై జేసీబీ మోటర్ సైకిల్‌ను ఢీ కొట్టిన ఘటనలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వనపర్తి జిల్లా కిష్టగిరికి చెందిన రవీందర్(32), పెంట్లవెల్లికి చెందిన శాలు(45) బైక్‌పై వెళ్తుండగా అడ్డాకులకు చెందిన జేసీపీ కాటవరం జాతీయ రహదారిపై ఢీ కొట్టడంతో అక్కడికక్కడే రవీందర్ మృతిచెందగా, శాలు తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రసవాల సంఖ్య పెంచాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 14: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలని డీఎంహెచ్‌వో సౌభాగ్య లక్ష్మీ సూచించారు. శుక్రవారం పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో పీహెచ్‌సీల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏఎన్ఎంలు నిర్దేశించిన ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్‌ను వందశాతం పూర్తి చేయాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో క్యాన్సర్ రోగులకు సంబంధించి ఓపీ చూసే సమయంలో ఓరల్ క్యాన్సర్ రోగులను గుర్తించాలన్నారు. సీహెచ్‌సీ పీవో సాయిరాం మాట్లాడుతూ శిశువులకు వేసే ప్రతి టీకాను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. పీహెచ్‌సీలలో చూసే ఓపీలో 15శాతం రోగులను టీ హబ్ పరీక్షల కోసం పంపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో గోవిందరాజు, డీడీఎం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

## జాతీయస్థాయి షూటింగ్ బాల్‌కు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కృష్ణ, ఫిబ్రవరి 14 : జాతీయ స్థాయి షూటింగ్ బాల్‌కు కున్సి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈనెల 7న హైదరాబాద్‌లోని దోమలగూడ వద్ద ఉన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఎంపికలో కావలి రఘు సత్తా చాటాడు. శుక్రవారం విద్యార్థి రఘు, పీడీ సౌమ్యను పాఠశాలలో రాష్ట్ర షూటింగ్‌బాల్ ఉపాధ్యక్షుడు గోపాలం శాలువాతో సన్మానించి మెడల్, సర్టిఫికెట్‌ను అందజేసి అభినందించారు. ఈనెల 21 నుంచి 23 వరకు నల్లగొండలో నిర్వహించే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారని పీడీ సౌమ్య తెలిపారు. అనంతరం జనగామలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు పవిత్ర, తనూజ, తాయప్ప, తరుణ్, బాబు, మురుగేందర్, నింగమ్మకు జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి గోపాలం ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ల మృతికి కొవ్వొత్తులతో నివాళి



మహబూబ్‌నగర్ : నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు



ఊట్కూరు : నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 : పుల్వామా దాడిలో ప్రాణత్యాగం చేసిన అమరులకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మాజీ సైనికులు ఘనంగా నివాళులర్పించారు. మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్, గౌరవ అధ్యక్షుడు ఎంఆర్‌కే రెడ్డి, సామ్యూల్, బాలీశ్వర్‌రెడ్డి, బీమయ్య, లక్ష్మారెడ్డి, గోవర్దన్‌రెడ్డి, ఎండీ అబ్దుల్, సోంభూపల్ రెడ్డి, శివరాజు, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, రాజేశ్వర్‌గౌడ్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

***భూత్పూర్‌లో..***

భూత్పూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని అన్నాసాగర్‌లో సన్‌రైజ్ గ్లోబల్ పాఠశాల విద్యార్థులు పుల్వామా దాడిలో మరణించిన భారత వీరసైనికులను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని వీధుల గుండా విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో భారత్ మాతాకీ జై, జై భారత్, జైజై భారత్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

***ఊట్కూరులో..***

ఊట్కూర్, ఫిబ్రవరి 14: జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన భారత సైనికుల త్యాగాలను స్మరిస్తూ శుక్రవారం మండలకేంద్రంలో వివిధ యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు గ్రామ పురవీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో అమర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ మౌనం పాటించారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ భద్రతే ధ్యేయంగా కృషి చేస్తున్న జవాన్ల సేవలను కొనియాడారు.

# న్యాయమూర్తిపై దాడి సరికాదు



మహబూబ్‌నగర్‌లో విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 : రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై గురువారం చెప్పు విసిరిన ఘటనపై మహబూబ్‌నగర్ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్‌నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. విధులను బహిష్కరించి జిల్లా కోర్టు గేటు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామ్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులపై దాడులను సహించేది లేదన్నారు. కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి. మహిళా న్యాయవాది ఉమామహేశ్వరి, సతీశ్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

***న్యాయవాదుల విధుల బహిష్కరణ..***

నారాయణపేట, ఫిబ్రవరి 14: హైదరాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా జడ్జిపై ఓ ఖైది దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందూనామాజీ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులో జడ్జీపై నేరస్తుడు చెప్పు విసిరి న్యాయ వ్యవస్థను కించపరిచేలా వ్యవహరించాడన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెన్నారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు.



నారాయణపేటలో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



తండ్రి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

### నారాయణగౌడ్‌కు ఘన నివాళి

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 14 : తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు విరసనోళ్ల నారాయణ గౌడ్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నారాయణగౌడ్ సమాధి వద్ద మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, ఆంజనేయులు, గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

## గృహ యజమానులకు నష్టం కలిగించొద్దు

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 14: కోస్గిలో రోడ్డు వెడల్పు పనులలో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో తాసీల్దార్, మున్సిపల్ అధికారులు, ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోయే వారితో సమావేశం నిర్వహించి మాట్లాడారు.. రూ. 4,200 స్కేర్ యాడ్ ప్రకారం రెసిడెన్షియల్ ప్లాట్లకు, రూ.11,600 కమర్షియల్ షాప్‌లకు నష్ట పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. 188మందికి గాను 165మంది ప్రభుత్వం చెల్లించే నష్ట పరిహారం తీసుకునేందుకు సమ్మతి తెలిపినట్లు పేర్కొన్నారు.

***డైరీ ఆవిష్కరణ..***

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన డైరీని ఆమె ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ బేన్‌షాలం, ఆర్డీవో రాంచందర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్, తాసీల్దార్ శ్రీనివాస్, కమిషనర్ నాగరాజు, ఏడీఏ నగేష్, హైమావతి పాల్గొన్నారు.

### తల్లిదండ్రులకు పాదపూజ



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 14: తల్లిదండ్రులను గౌరవించాలని సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు గోపన్‌బాయి బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలకు పూజలు నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మయ్యగౌడ్, హెచ్ఎం దత్తూచౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు.

### చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన క్రీడాకారులు

నారాయణపేట, ఫిబ్రవరి 14: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 200మంది క్రీడాకారులు పాల్గొనగా, రన్నింగ్, త్రోస్, జంపింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18, 19 తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పీవోలు రాకేశ్, అక్తర్‌పాషా, గణేశ్ పాల్గొన్నారు.

### భవనం మంజూరు చేయించాలి

నారాయణపేట, ఫిబ్రవరి 14: సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి హయాంలో జిల్లా కేంద్రంలో సేవాలాల్ బంజారా భవనం ఏర్పాటుకు రూ.కోటి మంజూరు చేశారని జిల్లా గిరిజన నాయకులు కిష్ట్యానాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అయితే రద్దయిన భవనాన్ని మంజూరు చేయించే బాధ్యత ఎమ్మెల్యే పర్ణికారెడ్డిపై ఉందన్నారు.

### యువతి అదృశ్యం : కేసు నమోదు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 14 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి శుక్రవారం అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. సుమారు 20ఏండ్ల వయసున్న యువతి కనిపించకుండా పోవడంపై ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

### రోడ్డు ప్రమాదంలో.. ఒకరు మృతి మరొకరికి గాయాలు

కృష్ణ, ఫిబ్రవరి 14: ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్రగాయాలు కాగా.. మహిళ మృతిచెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని గుడెబల్లూర్‌లోని టైరోడ్ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. టైరోడ్–హిందుపూర్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బైక్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో గుడెబల్లూర్‌కు చెందిన మహేశ్, మహాదేవి (50) తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తుండగా.. ప్రమాదం చోటుచేసుకున్నది. ప్రమాదంలో వీరిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు రాయిచూర్‌లోని రిమ్స్‌కు తరలించారు. మహాదేవి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఘటనపై పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.